# న్యాయం నిదురపోయింది



రచన :
శ్రీ వేముగంటి శ్రీనివాసరావు.

కోర్టు హాలంతా కిక్కిరిసిన జనంతో కిటకిటలాడుతూ వుంది. "యూ" ఆకారంగా వున్న టేబుల్ ముందు లాయర్లు కూర్చుని యున్నారు. చాలా మంది ప్రేక్షకులు ప్రెస్ రిపోర్టర్లు. ఫ్లాష్‌బల్బ్ కెమరాలతో ఫోటోగ్రాఫర్లు స్థలాభావంవల్ల నిల్చొనే యున్నారు. గోడగడియారపు టిక్ టిక్ ధ్వనులే భయానకంగా వినిపించేంతటి నిశబ్దంగా వుంది కోర్టుహాలు. ప్రతి ఒక్కరి చూపుల్లో గనుక మహత్యం వున్నట్టయితే రాము శరీరం బూడిద పెంటగా మారేది. ఇంతలో తలపైకెత్తి కోర్టుహాలంతా కలిగా చూచి___

"అవును నేచెప్పేది చాలావుంది యువరానర్. నే చెప్పే వివరాలు పూర్తిగా విని నాకెలాంటి శిక్ష విధించినా అనుభవించేందుకు సిద్ధంగా వున్నాను. అయినా నే చెప్పడం నా శిక్ష తగ్గాలనిగానీ, నే తప్పు చేయలేదనిగానీ నిరూపించుకునేందుకు కాదు. నే తప్పు చేశాను...కానీ...ఎలాంటి పరిస్థితుల్లో...అది తెలుసుకొని కసి ద్వేషం నింపుకున్న మీ హృదయాల్లో నాపై కాస్త సానుభూతి చూపితే చాలు. అందుకే నే చెప్పే ఈ నా గాథ!...అంటూ మొదలెట్టాడు.

♦ ♦ ♦

నలుగురిలో మంచి అనిపించుకునే పెద్దలకు హాని తలపెడితే హర్షించదు ఈ సంఘం. మేకతోలు కప్పుకున్న పులిలా మంచితన విషపు పొరలతో మనుషుల రక్తాన్ని పీల్చే పెద్ద మనుషులు చేసే అన్యాయాలను గుర్తించరు ఈ మనుషులు. మనలో మనిషి బలహీనతలను ఆసరా చేసుకుని మనలను వృద్ధివాళ్ళుగా జమచేసి వాళ్ళు ఆడే తెరమరుగు నాటకానికి అంతే లేదా! కంఠంలో బాధ ధ్వనించగా గొంతుకీర బోర్రాంది.

♦ ♦ ♦

రంగాపురం. పచ్చని పైరులూ [illegible] సిరి సంపదలతో విలసిల్లే గ్రామమే కాని భూపతి రావంటె ఆ గ్రామ ప్రజలందరికి సింహస్వప్నము. ఒకరి భార్యను బలవంతంగా చెరచడమన్నా, ఇంకొకరి ఇండ్లు తగలబెట్టించడమన్నా అతనికో లెక్కలోనిది కాదు. అంగబలము, అర్థబలము, అధికారబలమూ ఉన్న భూపతి రావు డబ్బుపై ఉన్న వ్యామోహామువల్ల అమాయకులైన పల్లె ప్రజలను మోసం చేసి తప్పుడు లెక్కలను వ్రాసి దొంగ సాక్షాలు సృష్టించి అన్యాయంగా డబ్బు గుంజి, భూములను స్వాధీన పరుచుకునే మనిషి. కాలం కలిసిరాక ఆయువుమూడి ఎవరైనా ధైర్యం చేసి ఇదేమని అడిగితే, అదేం చిత్రమో, తెల్లారేవరకల్లా ఆ మనిషి అయిపే వుండేదికాదు. అందుకే అతడంటె అందరికీ ఒక విధమైన భయం. ఈ వూరికి సింహస్వప్నమైన భూపతిరావు బోనులో బంధింపబడిన సింహంలా తనగదిలో గంభీరంగా పచార్లు చేస్తున్నాడు. అతని మదిలో అగ్ని పర్వతాలు ప్రేలుతున్నాయి. పాపం...అవి ఏ అమాయకుని చావుకు కారణమౌతాయో, ఎవరి సంసారాన్ని బూడిద పెంటగా మారుస్తాయో.

పచార్లు చేస్తున్న భూపతి ఒక్కసారిగా హుం... చూస్తాను, వెంకయ్య అంతు చూస్తాను. భూపతి అంటె ఏమిటో నిరూపిస్తాను. నా కోరిక కాదనడమే కాక నన్నే ఎదిరించి మాట్లాడుతాడా. వాని కంత ధైర్యమా! అంటూ పచార్లు ఆపి "అవునూ!......నారాయణా.....నీకెట్లా చిక్కు కాదంటావు" తన పేరు వినపడగానే అంతవరకూ భయంగా భూపతిరావునే చూస్తున్న నారాయణ ఒక్కసారిగా ఉలిక్కిపడి "అయ్యా" అంటూ చేతులు నలుపుకుంటూ నిలుచున్నాడు. నారాయణ భూపతి గుమాస్తా, అంతే గాక అతను ఆలోచనలకు కేంద్రంలాంటి వాడు. ఏ పనైనా కార్యరూపం దాల్చాలంటె [illegible] అవసరం.

మన్నికకు, అందానికి...
పంజు టెక్స్ వారి
* మాస్టర్ * ఫాంటెక్స్
ఫైన్ బనియన్లనే వాడండి.
ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు :—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

"అదేనయ్యా - ఎలా చిక్కుతాడంటావు" అంటూ హూంకరించాడు. "అయ్యా - వెంకయ్యాండి - చిక్కడండీ - మనిషేగాక ఇంతవరకీ కూడా ఒక్క పైసా బాకీ లేదు - పోనీ ఎవ్వరితోనైనా తగాదా పడ్డాడా అంటె ఇంతవరకూ అదీ లేదు. ఇతరులకు సహాయం చేయడమే గాని, ఇంకొకరి సహాయం ఇంతవరకు పొందలేదు. ఊరందరికి అతనంటె మంచి అభిప్రాయమే ఒక్క మనవ" త... చెప్పబోతున్న నారాయణ మాటల కడ్డొస్తూ -

"అవునయ్యా - నీ అధిక ప్రసంగం - ఇంకేమో చూస్తుండి పోయాడు. ఇదేమిటి తుఫాను రాబోతూ ముందటి ప్రశాంతత అనుకుంటూ తనూ అటు వైపు దృష్టి మరల్చాడు నారాయణ. దిమ్మపై పెట్టిన దీపం బాగా బాగా వెలుగుతుంది దాని చుట్టూ ఎన్నో రకాల పురుగులు ఎగురుతున్నాయి. నారాయణ కేమీ అంత పట్టలేదు.

"అయ్యా - ఏమిటలా చూస్తూన్నారు" అంటూ అడిగాడు బిక్క - బిక్క మంటూనే.

"ఏంటూ? దొరికిందయ్యా వెంకయ్య చిక్కడానికే ఉపాయం దొరికింది" "ఏంటీ దీపంలోనే" అంటూ పిచ్చి వాడిలా చూశాడు. "అవును దీపంలోనే దొరికింది. చూడవయ్యా దీపం వెలుగుతుంది, కావునే దాని చుట్టూ ఈ పురుగులు ఎగరగలుగుతున్నవి, దాని వెలుతురు సహాయంలో. కాని ఇప్పుడు చూడు అంటూ దీపాన్ని ఆర్పివేశాడు. గదంతా చిమ్మ చీకటి ఆవరించుకొంది. ధూవతిరావు కట్టుకొన్న దోవతి లాల్చి మాత్రమే తెల్లగా మసక మసగ్గా కనిపిస్తున్నాయి, నారాయణ గుండెలు పీచుపీచు మంటున్నాయి.

"చూశావా నారాయణ ఇప్పుడు ఆ పురుగులు ఎక్కడికి కెళ్ళాయి, గమ్యం తెలియకుండా ఎగురుతూ! చెల్లా చెదరయ్యాయి ఎన్నో మన కాళ్ళ క్రింద పడిపోతాయి కదా!

"అవును" అంటు తలవూపాడు, నారాయణ కాని వెంకయ్యకూ దీపానికీ గల సంబంధమేమిటో అంతుపట్టలేదు. ఎంత ఆలోచించినా మానవునికి గల సహజమైన కుతూహలంతో "కాని" అంటూ మనసులోని మదనను పైకి అడిగేయబోయాడు. నారాయణ.

(సశేషం)



అన్నపూర్ణా స్టుడియోస్
&
జగపతి ఆర్ట్స పిక్చర్స
స్కోప్ కలర్ చిత్రం
"రామకృష్ణులు"లో
ఎ.ఎన్.ఆర్.- ఎన్.టి.ఆర్.